
www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 3 ఫిబ్రవరి 2023





నెల్లూరు రూరల్ 'ఆదాల'కే అప్పగింత..!

- అభ్యర్థి కూడా ఆయనే
- సిఎం సంచలన నిర్ణయం
- ఆదాల, వంటేరు సిఎంతో భేటి
- ఆదాల అనుచరులు సంబరాలు

నెల్లూరు రూరల్ వైసిపి ఇన్‌ఛార్జిగా నెల్లూరు ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డిని వైసిపి అధిష్టానం ప్రకటించింది. ఇదే సమయంలో నెల్లూరు నియోజకవర్గ రూరల్ అభ్యర్థిగా ఆయనే కొనసాగుతారని పార్టీ అధికారికంగా ప్రకటించింది.గురువారం సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదాలను అమరావతికి ఆహ్వానించారు. ఢిల్లీ నుంచి తాడేపల్లికి వచ్చిన ఆయన తొలుత రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి, నెల్లూరు రీజియన్ కో-ఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసులరెడ్డిలతో భేటీ అయ్యారు. సిఎంతో చర్చించిన తర్వాత ప్రస్తుత ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డికి పూర్తి బాధ్యత అప్పగిస్తూ సిఎం నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రకటనతో ఆదాల అనుచరులు నగరంలో భారీ బాణ సంచి కాల్చి సంబరాలు చేసుకున్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూర రూరల్ నియోజకవర్గంలో రెండ్రోజులుగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది.రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వైసిపి అధిష్టానంపై విమర్శలు చేశారు. తన ఫోన్‌ను ట్యాపింగ్ చేశారని, తనను అవమానపరుస్తూ అనుమానం వ్యక్తం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో 2024 ఎన్నికల్లో నెల్లూరు టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తానని ఆడియో బయటకొచ్చింది. ఈ నేపథ్యంలో శ్రీధర్‌రెడ్డి పార్టీ వీడడం ఖాయమని అధిష్టానం భావించింది. ఇదే సమయంలో బుధవారం మీడియా సమావేశం ఏర్పాటుచేసి తాను వైసిపిలో కొనసాగలేనని ప్రకటించారు. ఈ నేపథ్యంలో వైసిపి అధిష్టానం దిద్దుపాటు చర్యలు మొదలు పెట్టింది. నెల్లూరు రీజియన్ ఇన్‌ఛార్జి బాలినేని శ్రీనివాసులరెడ్డి, మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలతో పలుమార్లు వైసిపి అధిష్టానం చర్చించింది. రూరల్‌లో కోటంరెడ్డిని ఢీకొట్టే అభ్యర్థి కోసం అన్వేషించింది. ఆదాల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రూప్‌కుమార్ యాదవ్, ఆనం విజయకుమార్‌రెడ్డిల పేర్లు ముందుకొచ్చాయి. ఈ మూడు పేర్లపై రెండ్రోజుల నుంచి వైసిపి అధిష్టానం సుదీర్ఘంగా చర్చించింది. బలమైన క్యాడర్ కలిగి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్న కోటంరెడ్డిని ఢీకొట్టాలంటే ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఒక్కరే సరిపోతారని ఆ పార్టీ నిర్ణయించింది. ఇదే విషయమై పలుమార్లు ఆదాల ప్రభాకర్‌రెడ్డితో చర్చించినప్పటికీ తొలుత ఆయన విముక్త వ్యక్తంచేసినట్లు సమాచారం. సిఎం జగన్మోహన్‌రెడ్డి గురువారం ఉదయం ఆయనను తాడేపల్లికి ఆహ్వానించారు. ఢిల్లీ నుంచి వచ్చిన ఆయన నేరుగా సజ్జల రామకృష్ణారెడ్డి, బాలినేని శ్రీని వాసులరెడ్డిలతో సమావేశం అయ్యారు. మధ్యాహ్నం అందరూ కలిసి సిఎంతో భేటి అయ్యారు. కోటంరెడ్డికి ధీటుగా నిలబడే వీరేనని ఈ ఏడాదిపాటు పనిచేస్తే 2024అభ్యర్థి కూడా మీరేనని సిఎం హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈప్రతిపాదనలకు ఆదాల ప్రభాకర్‌రెడ్డి అంగీకరిం చినట్లు తెలిసింది. ఈ విషయాన్ని సజ్జల రామకృష్ణారెడ్డి విజయవాడలో అధికారికంగా ప్రకటించారు. రెండ్రోజులుగా జరిగిన వైసిపిలో ఉత్కంఠ రాజకీయాలకు తాత్కాలికంగా తెరపడింది. ఆదాల, కోటంరెడ్డి కోటను ఎలా బద్దలు కొడతారో చూడాలి.ఆదాలను అధికారికంగా ప్రకటిం చడంతో రామ్మూర్తినగర్‌లోని ఆయన నివాసంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు బాణా సంచ కాల్చి సంబరాలు చేసుకున్నారు.కావలి మాజీ ఎంఎల్‌ఎ వంటేరు వేణుగోపాల్‌రెడ్డి సిఎంను కలిశారు. ప్రస్తుతం ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పనితీరు బాగాలేదని, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని వచ్చే ఎన్నికల్లో టికెట్ ఇవ్వరనే ప్రచారం జరుగుతున్న సమయంలో వంటేరు సిఎంను కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఆదాల ప్రభాకర్‌రెడ్డి గెలిచితీరుతారని నినాదాలు చేశారు. కార్యక్రమంలో వైవి రామిరెడ్డి, కొండ్రెడ్డి రంగారెడ్డి, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం పది గంటలకు కోటంరెడ్డి మరోసారి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో ఏం బాంబు తేలుస్తారని ఉత్కంఠ నెలకొంది.



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితో ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి, బాలినేని, వంటేరు వేణుగోపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న కమిషనర్ హరిత

పన్ను వసూళ్లు వేగవంతం

ప్రజాశక్తి-నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో వాణిజ్య ప్రకటనల ప్రదర్శన పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను కమిషనర్ హరిత ఆదేశించారు. కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్‌లో పట్టణ ప్రణాళికా విభాగం అధికారులతో కమిషనర్ గురువారం సమీక్ష నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ 2016 సంవత్సరం నుంచి ప్రకటనల పన్నుల బకాయిలను పూర్తిగా వసూలు చేయాలని ఆదేశించారు. సమీక్షలో నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీ నిర్మాణ పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు నవరత్నాల్లో భాగంగా పేదలందరికీ శాశ్వత గృహ వసతి కల్పించే దిశగా రూపొందిస్తున్న జగనన్న కాలనీల్లో నిర్మాణ పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని గృహాలను ఉగాది నాటికి లబ్ధిదారులకు పంపిణీ చేయాలని ఎంఎల్‌ఎ అనిల్ కుమార్ యాదవ్ అధికారులను సూచించారు. స్థానిక ఇస్కాన్ సిటీ ప్రాంతంలోని నగర ఎంఎల్‌ఎ క్యాంపు కార్యాలయంలో నగరపాలక సంస్థ కమిషనర్ హరిత, హౌసింగ్ కార్పొరేషన్, మెప్మా, పబ్లిక్ హెల్త్ ఉన్నతాధికారులు, కాంట్రాక్టర్లతో గురువారం సమీక్ష నిర్వహించారు. ఎంఎల్‌ఎ మాట్లాడుతూ జగనన్న కాలనీ లే అవుట్లలో స్లాబ్ లెవెల్ పూర్తి అయిన గృహాల లబ్ధిదారులకు మెప్మా ఆధ్వర్యంలో వెంటనే రుణాలు మంజూరు చేసి నిర్మాణాలను పూర్తి చేయాలని సూచించారు. హౌసింగ్ కార్పొరేషన్ పీడీ వెంకటదాస్, డిఇ దయాకర్, మెప్మా పి.డి రవీంద్ర, పబ్లిక్ హెల్త్ ఎస్.ఈ గోపాల్ రెడ్డి, ఈ.ఈ ఆలీ, ఆర్.డి.ఓ మలోల, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ

మేఘన కుటుంబాన్ని ఆదుకోవాలి

ఐద్వా, ఎస్‌ఎఫ్‌ఐ డిమాండ్



మాట్లాడుతున్న ఐద్వా నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు :మేనమామ చేతిలో అత్యాచారానికి గురై మృతిచెందిన బాలిక బండారు మేఘన కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని నిందితుణ్ని కఠినంగా శిక్షించాలని ఐద్వా, ఎస్‌ఎఫ్‌ఐ నాయుకులు డిమాండ్ చేశారు. గత ఏడాది సెప్టెంబర్‌లో వెంకటాచలం మండలం, చెమిడిగుంటకు చెందిన బాలిక మేఘన మేనమామ చేతిలో అత్యాచారానికి గురై అనంతరం యాసిడ్ దాడికి గురై తీవ్రంగా గాయపడిన బాలిక చెన్నయ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆ బాలిక మృతిపై విచారం వ్యక్తం చూస్తూ నిందితుడిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఐద్వా, ఎస్‌ఎఫ్‌ఐ రూరల్ కమిటీల ఆధ్వర్యంలో బుజబుజనెల్లూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిరసన చేపట్టారు. బాలిక తల్లిదండ్రులను పరామర్శించారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. నాయకులు మాట్లాడుతూ 9వ తరగతి చదువుతున్న బండారు మేఘన గడిచిన 5 నెలలుగా మృత్యువుతో పోరాడి బుధవారం కన్నుమూయడం బాధాకరమన్నారు. మేన మామ కర్కశత్వానికి మేఘన బలికా వటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. ప్రభుత్వం మహిళల రక్షణ కోసం చేసిన చట్టాలను పారదర్శకంగా అమలు చేయాలని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. మద్యం, మాద కద్రవ్యాలు, ఫోర్న్ వీడియాల యాప్‌లను నిషేధించాలని డిమాండ్ చేశారు. ఐద్వా రూరల్ ఐద్వా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ వరలక్ష్మి , షేక్ షాహి నాబేగం , నాయకులు షంషాద్ , ఎస్ ఎఫ్ ఐ నెల్లూరు రూరల్ కమిటీ అధ్యక్షుడు సుకుమార్ , ఉపాధ్యక్షులు సిసింద్రీ , లోకేష్, యశ్వంత్, భార్గవ్ , అవినాష్ శాఖా కార్యదర్శి బాబు షబ్బీర్ పాల్గొన్నారు.

సిపిఎం నివాళి

ప్రజాశక్తి-నెల్లూరు :గత ఐదు నెలల కిందట బుజబుజ నెల్లూరు హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న బండారు మేఘన పై కామాంధుడు చేసిన యాసిడ్ దాడి కారణంగా శరీరం కాలిపోయి అపస్మారక స్థితిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినది. బాలిక మృత దేహాన్ని బుజబుజనెల్లూరుకు బంధువులు తీసుకొచ్చారు. ఈ సమాచారం తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య స్థానిక శాఖ కార్యదర్శి బి.బాబు, ఎస్‌కె కాలేషా, ఆటో కార్మిక సంఘం నాయకులు సందర్శించి నివాళు లర్పించారు. అనంతరం బాలిక కుటుంబ సభ్యులను (తల్లిదండ్రులను) పరామర్శించి సంతాపం తెలిపారు. బాలిక మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించేందుకు వారి సొంత గ్రామమైన కలువాయి గ్రామానికి తీసుకెళ్లారు. సిపిఎం నాయకులు మాట్లాడుతూ ఈ బాలికపై దాడికి పాల్పడిన వ్యక్తిని తక్షణమే అరెస్టు చేయాలన్నారు. మేఘన కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



బాలిక మృతదేహానికి నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు

ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ప్రదర్శన

మేఘన మతికి కారణమైన నాగరాజును కఠినంగా శిక్షించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. వెంకటాచలం మండలం చెమ్మిడిగుంట, నక్కల కాలానికి చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థినిపై మేన మామ అత్యాచారం చేసి యాసిడ్ దాడికి పాల్పడటంతో చెన్నైయ్‌లో చికిత్స పొందుతూ మృతిచెందింది. ఆ విద్యార్థిని మృతికి సంతాపంగా మద్రాస్ బస్టాండ్ సమీపంలోని బీసీ హాస్టలోల కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీహర్ష, శ్రీనివాసులు మాట్లాడారు. మేఘనపై దాడి హేయమన్నారు. ఈ ఘటనకు పాల్పడిన నాగరాజును కఠినంగా శిక్షించాలన్నారు. అశ్లీల చిత్రాలు, మద్యం, మాదక ద్రవ్యాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. బాధితురాలి కుటుంబానికి 20 లక్షలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ సిటీ కార్యదర్శి నరేంద్ర అనిల్ ,సుకుమార్ ,సిసింద్రీ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



కొవ్వొత్తులతో ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

శనగ పంట పరిశీలన

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : మండలంలోని నేకునాంపురం, శింగమనేనిపల్లె గ్రామాల్లో సాగవుతున్న శనగ పంట పొలాలను మండల వ్యవసాయాధికారి ఎం హేమంత్ భరత్ కుమార్ రైతులతో కలిసి గురువారం పరిశీలించారు. శనగలో ఎండు తెగులు ఉందని, నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. రబీ సీజన్‌లో సాగు చేసిన శనగ, పొగాకు, పత్తి పంటలను రైతులు సచివాలయాల పరిధిలోని రైతుభరోసా కేంద్రాల నందు వ్యవసాయ, ఉద్యాన సహాయకుల ద్వారా ఈ-పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. వ్యవసాయ సహాయకులు వై ప్రభు, రైతులు పాల్గొన్నారు.



మంత్రి 'కాకాణి' పరామర్శ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :ఇటీవల మృతిచెందిన వైసిపి సానుభూతి పరుల కుటుంబాలను వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి గురువారం పరా మర్శించారు.మండలంలోని వెంకన్నపాలెం గ్రామానికి చెందిన సర్పంచ్ చింతా సుబ్రహ్మణ్యం తల్లి, అదే గ్రామానికి చెందిన పంది ఏడుకొండలు తల్లి, కొత్తపాలెం గ్రామానికి చెందిన అంగిలికం మహేంద్ర తండ్రి సుబ్రహ్మణ్యంలు మతిచెందారు. మంత్రి మతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు.మంత్రి వెంట కార్యదర్శి, విజయ డైరీ మాజీ చైర్మన్ చిల్లకూరు సుధీర్ రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, స్థానిక వైసీపీ నాయకులు దువ్వూరు గంగాధర్ రెడ్డి ఉన్నారు.



5న ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి -పొదలకూరు :పట్టణంలోని శ్రీనివాస నగర్‌లో ఉన్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఈనెల 5న ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.విరాళాలు ఇవ్వదలచిన 9948673151, 9701639156 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

బహుమతి అందజేత

ప్రజాశక్తి -కందుకూరు :జాతీయ ఓటర్ దినోత్సవం పురష్కరించుకొని గత నెల 21వ తేదీన పట్టణంలోని బాలికల పాఠశాలలో నిర్వహించినవ్యాసరచన, డిబెట్ అంశంలో పటిష్టమైన ఎన్నికల నిర్వహణకు సంస్కరణలు- యువ ఓటరుగా సలహాలు సూచనలు అనే అంశంపై డిగ్రీ విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. శ్రీవివేక డిగ్రీ కళా శాలకు చేందిన విద్యార్థి సయ్యద్ సఫిముని పాల్గొని డిబెట్‌లో నియోజకవర్గ స్థాయిలో ప్రథమ బహుమతి, వ్యాసరచనలో ద్వితీయ బహుమతి సాదించారు. గురు వారం 3వ జాతీయ ఓటర్స్ డే సందర్భంగా సబ్ కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. కళాశాలలో సయ్యద్ సఫిమునిని బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యా సంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ బెజవాడ నరేంద్రబాబు, బాలభాస్కరావు, ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు అభినందించారు.

ఫోరెన్సిక్ ఎంట్రన్స్ ఫలితాల్లో
'గాయత్రి' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -కందుకూరు : దేశంలో నేరాల పరిశోధనకు, నేర నియంత్రణకు, పోలీస్ న్యాయ వ్యవస్థకు సహకరించే ఫోరెన్సిక్ నిపుణులు మూడేళ్ల బిఎస్‌సి ఫోరెన్సిక్ సైన్సు కోర్సులకు ప్రతి ష్టాత్మకంగా నిర్వహించే జాతీయ ఫోరెన్సిక్ సైన్స్ కోర్స్‌కు జాతీయ స్థాయిలో జనవరి 29న నిర్వహించిన ప్రవేశ పరీక్షల్లో కందుకూరులోని గాయత్రి ఐ.ఐ.టి, నీట్ అకాడమీ విద్యార్థులు ప్రతిభ చూపారు.సీనియర్ బైపిసి విభాగంలో ఎస్.చైత్రవి, ఎస్.కె.ఆశ్రీన్, ఎస్.కె .మోహసీన్, డి.సాయి మదన్ ఆన్‌లైన్ ఎంట్రన్స్ పరీక్షలో పాల్గొని సీటు సాధించారు. ఐ.ఐ.టి క్యాంపస్‌లో నిర్వహిం చిన అభినందన కార్యక్రమంలో నలుగురు విద్యార్థులను ఆ విద్యా సంస్థల అధినేత సి.ఎచ్.రామకష్ణ రావు అభినందించారు. గాయత్రీ విద్యాసంస్థల డైరెక్టర్ సి.ఎచ్.భరద్వాజ్, గాయత్రీ ఐ.ఐ.టి ప్రిన్సిపాల్ ఎస్.రాంబాబు మాట్లాడారు. గాయత్రీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి.గీతా శ్రీనివాస్ పాల్గొన్నారు.



ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

దళితులపై దాడులను అరికట్టాలి

8న దగదర్తిలో సదస్సు

ప్రజాశక్తి-నెల్లూరు: దళితులపై జరిగే దాడులను అరికట్టాలని కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అంద్ర మాల్యాద్రి కోరారు. గురువారం స్థానిక బాలాజీనగర్ సమీపం లోని కెవిపిఎస్ కార్యాలయంలో ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం నేలపాటి రఘు రామయ్య అధ్యక్షతన నిర్వహించారు. కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అంద్రా మాల్యాద్రి పాల్గొని మాట్లాడుతూ ఇటీవల దగదర్తి మండలంలో వరుసగా దళితులపై వరుస దాడులు జరిగాయన్నారు. అదే సమయంలో పోలీసుల వేధింపులు పెరిగాయన్నారు. దీంతో సామాన్య ప్రజలతోపాటు దళితులు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. దళితులకు రక్షణగా నిలబడేందుకోసం కెవిపిఎస్ ,వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన దగదర్తిలో సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. దళిత సంఘాల నాయకులు, మేధావులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని చేయాల న్నారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆలూరు తిరుపాలు, సహాయ కార్యదర్శి ఆత్మకూరు నాగయ్య, సభ్యులు జి. పెంచలయ్య, నూకల పాటి మోహన్‌రావు మోడేగుంట రామచంద్రయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కెవిపిఎస్ నాయకులు

వ్యవసాయ రంగాన్ని విస్మరించిన బడ్జెట్

నెల్లూరు :కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ వ్యవసాయ కూలీలు, పేదలు, రైతులను విస్మరిచడంతో వ్యవసాయ రంగం తీవ్రంగా దెబ్బతిన నుందని వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య, జిల్లా అధ్యక్షుడు జొన్నలగడ్డ వెంకమ్మ రాజు విమర్శించారు. ఈ మేరకు గురువారం వారు ఓ ప్రకటన విడుదల చేవారు. వ్యవసాయ కూలీలకు పేదలకు జీవనాధారమై ఉపాధి హామీ చట్టానికి కేంద్ర బడ్జెట్లో గత ఏడాది కన్నా ఈ ఏడాది భారీగా కోతలు విధించి నిధులు తగ్గించిందన్నారు. పేదలకు నాలుగు మెతుకులు పెడుతున్న టువంటి ఆహార భద్రత నిధులు తగ్గించేసి కేవలం కళ్లనీళ్ళు తుడిచే విధంగా నామమాత్రంగా నిధులు కేటాయించడం చాలా బాధాకరమన్నారు. వ్యవసాయ రంగానికి నామమాత్రంగా నిధులు కేటాయించి సంపన్ను లకు రాయితీలు కల్పించి పేద రైతులను వ్యవసాయ కూలీలను విస్మరిం చిందన్నారు. వ్యవసాయ రంగానికి, ఉపాధి హామీ చట్టానికి కేంద్ర బడ్జెట్ లో నిధులు పెంచకపోతే ఏప్రిల్ 5న లక్షల మందితో ఢిల్లీ నగరంలో కదం తొక్కుతామన్నారు.

కార్మికులు ఐక్యంగా ఉండాలి

ప్రజాశక్తి -కందుకూరు :టువీలర్ మెకానిక్ కార్మికులంతా ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలని టూవీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దాయినేని ధర్మా పేర్కొన్నారు. కందుకూరు ఆదిత్య రెస్టారెంట్‌లోని ఫంక్షన్ హాలులో గురువారం టూవీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు దాయినేని ధర్మా పాల్గొని మాట్లాడారు. ఒకరికి ఒకరు ఆపదలో ఉన్న సమయంలో సాయంచేసు కోవడం గొప్ప విషయ మన్నారు. పట్టణంలోని సీనియర్ మెకానిక్ ఖాదర్ బాషా ఆరోగ్యం దెబ్బతిని ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవడానికి పెద్ద మొత్తంలో ఖర్చు అందన్నారు. ఖాదర్ బాషా ఆర్థిక పరిస్థితిని రాష్ట్ర కమిటీ దష్టికి తీసుకెళ్లి సాయపడదామని తాను చెప్పానన్నారు. అన్ని జిల్లాలోని మెకానిక్ సోదరులు సాయం చేయడం ద్వారా కొంత మొత్తాన్ని ఇవ్వడానికి ముందుకు వచ్చారన్నారు. టూవీలర్ అసోసియేషన్ ఓ యాప్‌ను రూపొం దించిదని, దాని ద్వారా మెకానికులకు వచ్చే ఇబ్బందులను తెలుసుకొని ఆదుకోవడం జరుగు తుందన్నారు. కందుకూరులో జరిగిన సభలో ఖాదర్ బాషాకు దాదాపు మూడు లక్షల 50 వేలు, సాయి అనే మెకానిక్‌కి రూ.10000, నరేష్ అనే మెకానిక్‌కి రూ.10 వేలు అందజేశారు. రాష్ట్ర ట్రెజరర్ జుబేర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బదురు ద్దీన్,గుంటూరు టౌన్ అధ్యక్షుడు రామకష్ణ, అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆసిఫ్‌వల్లి, అసోసియేషన్ నాయకులు ఎస్‌కె ఖుద్దూస్, జిలానీ, నజీర్, మహబూబ్ బాషా, ఖాదర్ బాషా, ఖలీమా, రహిమాన్, ఆంజనేయులు, ఎస్‌కె రూబి పాల్గొన్నారు.



మెకానిక్ ఖాధర్ బాషాకు సాయం అందిస్తున్న రాష్ట్ర నాయకులు

క్రీడల్లో సత్తా చాటిన విద్యార్థులు

ప్రజాశక్తి -కందుకూరు :రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ 21వ క్యాటగిరి మహిళా విభాగంలో జనవరి 21న విజయవాడ మున్సిపల్ స్టేడియంలో పోటీలు జరిగాయి. ఈ పోటీలలో కందు కూరులోని వివేక డిగ్రీ కాలేజీ విద్యార్థులు నెల్లూరు జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించి మహిళల కేటగిరీలో రాష్ట్ర స్థాయిలో తతీయ స్థానం సాధిం చారు. ఆక్సఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు పి మానస, టి మానస, క్రీడాకా రులను అభినందించారు. కళాశాలలో విద్యుత్‌తో పాటు క్రీడలకు ప్రాతినిధ్యం ఇస్తూ వీరిని స్ఫూర్తిగా తీసుకొని క్రీడలలో జాతీయ స్థాయిలలో విద్యార్థులు రాణించాలని కోరారు. క్రీడాకారులకు కావాల్సిన మౌలిక వస తులను కల్పించడానికి కళాశాల ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఆక్సఫర్డ్ విద్యా సంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు ,డైరెక్టర్స్ బాల భాస్కరరావు, బెజవాడ నరేంద్ర బాబు, కళాశాల ప్రిన్సిపల్ అబ్బూరి వెంకటేశ్వర్లు ఉన్నారు.



క్రీడాకారులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

పోలింగ్ కేంద్రాలలో పరిశీలన

ప్రజాశక్తి -కందుకూరు :త్వరలో జరిగే ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి పోలింగ్‌స్టేషన్ల ఎంపిక, అక్కడ కలిపించాల్సిన మౌలిక వసతులు గురించి గురువారం మునిసిపల్ కమిషనర్ ఎస్ మనోహర్, తహశీల్దార్ సీతారామయ్య పరిశీలించారు. ఇతర సిబ్బందితో కలిసి జెడ్‌పి గర్ల్స్ హై స్కూల్, జడ్పీ బాయ్స్ హై స్కూల్లో పరిశీలించారు.



గడపగడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి -వెంకటాచలం

గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ఇంటి వద్దకే నడిచొచ్చేలా సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలో ఇడిమేపల్లి గ్రామపంచాయతీ జంగాలపల్లి గిరిజన కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా పర్యటించిన మంత్రికి ఆ గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఇడమేపల్లి సర్పంచ్ ఉప్పు యశస్విని, ఎంపీడీవో సుస్మిత, తాసిల్దార్ కష్ణయ్య, మాజీ జడ్పిటిసి మండల వెంకట శేషయ్య ఉప ఎంపీపీ కనుపూరు కోదండరామిరెడ్డి,ఈదగాలి ఇడిమేపల్లి ఎంపీటీసీ నందన్ రెడ్డి రాపూర్ అంకయ్య. ఇసుక పాలెం సర్పంచ్ అడపాల ఏడుకొండలు ఉన్నారు.

కార్మికుల హక్కులను పరిరక్షించాలి

ప్రజాశక్తి -కందుకూరు : సిఐటియు కందుకూరు పట్టణ కమిటీ సమావేశం గురువారం దాసరి రామ్మూర్తి అధ్యక్షతన జరిగింది. సిఐటియు నెల్లూరు జిల్లా నాయకురాలు ఎస్కే సల్మా సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ కార్మిక హక్కులను కాలరాస్తున్నాయని చెప్పారు. వీటికి వ్యతిరేకంగా ఈ నెల 4న నెల్లూరు డాక్టర్ జెట్టి శేషారెడ్డి ట్రస్ట్ భవన్‌లో జరిగే కార్మికుల సమావేశానికి అందరూ హాజరు కావాలని కోరారు. సమావేశంలో అంగన్‌వాడీ రాష్ట్ర నాయకులు అనురాధ, కందుకూరు మండల అంగన్‌వాడీ నాయకులు కె ఉమామహేశ్వరి, కె మస్తానమ్మ ,దుబాకో యూని యన్ నాయకులు శరత్, భవన నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో పేదలకు మొండి చేయి

ప్రజాశక్తి -గుడ్లూరు :బడ్జెట్లో పేదలకు మొండి చేయి చూపిందని వ్యవసాయ కార్మిక జిల్లా సహాయ కార్యదర్శి జి వెంకటేశ్వర్లు విమర్శించారు. ఈ బడ్జెట్ సంపన్నులకు రాయితీలు కల్పిస్తూ గ్రామీణ పేదలకు కోతలు విధించిందన్నారు. ఉపాధి హామీ పథకానికి గత ఏడాది 89వేల కోట్లు కేటాయిస్తే ఈ సంవత్సరం కేవలం 60వేలు కోట్లు కేటాయిం చడం ఏమిటని ప్రశ్నించారు.

'టంగుటూరి'కి నివాళి

ప్రజాశక్తి -కందుకూరు :ధీరోత్తముడు ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు అని ఆంధ్రకేసరి సేవా సమితి అధ్యక్షులు మంచిరాజు మురళి అన్నారు. ప్రకాశం జిల్లా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రకాశం పంతులు రోడ్డులో ఉన్న ప్రకాశం పంతులు విగ్రహానికి ఆంధ్రకేసరి సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం పూలమాలవేసి నివాళులర్పించారు. ఆంధ్రకేసరి సేవా సమితి ప్రధాన కార్యదర్శి విప్పగుంట సుబ్బారావు, విప్పగుంట మాధవరావు, గణపతి రాజు శేషగిరి, కాకర్ల రాజగోపాల్, కె చంద్రశేఖర్ రెడ్డి,మోహనరావు ఉన్నారు.



రూ. 10 వేలు విరాళం

ప్రజాశక్తి-నెల్లూరు :స్థానిక వేదాయపాళెం సమీపంలోని స్వర్ణ దీపం చారిటబుల్ ట్రస్ట్‌కు ఆర్థిక సాయంగా ఎస్ఎస్‌వి స్కూల్ విద్యార్థులు రూ.10 వేలు విరాళంగా అందజేశారు. నగరంలోని 11వ డివిజన్ ఎన్‌టిఆర్ నగర్ ప్రాంతాల్లో ఉన్న శ్రీనివాస విద్యానికేతన్ విద్యార్థులు ఆ స్కూల్ కరస్పాండెంట్ ఆవుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో దివ్యాంగుల, వృద్ధుల స్వర్ణ దీపం చారిటబుల్ ట్రస్టుకు రూ.10వేలు అందజేశారు. స్వర్ణ దీపం చారిటబుల్ ట్రస్టు కమిటీ సభ్యులు, స్కూల్ టీచర్లు ఉన్నారు.

బహిరంగ వేలం వాయిదా

ప్రజాశక్తి-వలేటివారిపాలెం :వలేటివారిపాలెం గ్రామ పంచాయతి పరిధిలోని రామన్న చెరువులో చిల్లకర్ర కొట్టుకునేందుకు బహిరంగ వేలం పాట గురువారం జరగాల్సి ఉండగా, వాయిదా పడినట్లు పంచాయతి కార్యదర్శి స్వాతి తెలిపారు. తదుపరి జరగాల్సిన బహిరంగ వేలంపాట తేదీని తర్వాత తెలియజేస్తామని తెలిపారు.

పొగాకు క్యూరింగ్‌పై అవగాహన

ప్రజాశక్తి -కందుకూరు : పక్వానికి వచ్చిన పొగాకు ఆకులు రెలిచి క్యూరింగ్ చేయడంతో నాణ్యమైన దిగుబడులు పొందవచ్చునని కందుకూరు ఒకటో వేలం కేంద్రం నిర్వహణ అధికారి చైన్ రామ్ మీనా పొగాకు రైతులకు సూచించారు. గురువారం మండలంలోని పందలపాడు గ్రామంలో పొగాకు రైతులకు ఆకు రెలుచుట, క్యూరింగ్, రీడింగ్స్, గ్రేడింగ్ సమయాల్లో పాటించాల్సిన పలు పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చైన్ రామ్ మీనా మాట్లాడుతూ క్యూరింగ్, గ్రేడింగ్ సమయాల్లో పొగాకులో అన్ని పదార్థాలు కలవకుండా చూసు కోవాలని సూచించారు. అన్య పదార్థాలు లేని పొగాకు మాత్రమే మార్కెట్లో డిమాండ్ ఉంటుందని తెలిపారు. క్యూరింగ్ సమయంలో బేరన్లో గొట్టాలపై ఆకులు పడకుండా ఇనుప జాలీలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఐటిసి మేనేజర్ సోహైల్, పోలిశెట్టి కంపెనీ ప్రతినిధి రామాంజనేయులు , జిపిఐ ప్రతినిధి ఉన్నం శ్రీనివాసరావు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న డాక్టర్ అనూష

హెల్త్ సెంటర్‌లో తనిఖీ

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలంలోని బూదవాడలోజరుగుతున్న ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని డాక్టర్ పి.అనూష తనిఖీ చేశారు.రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఎఎన్ఎం ప్రజలకు అందుబాటులో ఉండాలని, గర్భిణులకు, బాలింతలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ టీకాలు వేయాలన్నారు. జ్వరాలు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్వాడీల్లో ప్రభుత్వం అందించు పౌష్టికాహారం తీసుకోవాలని, మంచి ఆహారం తీసుకుంటూ సుఖ ప్రసవం కోసం ఆత్మకూరు జిల్లా ఆసుపత్రికి పంపాలన్నారు. ప్రభుత్వం అందించు 104, 108 తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో మస్తాన్ బాబు, సూపర్‌వైజర్లు సైదా, భాజామొహిద్దీన్, ఎఎన్ఎం నూర్జహాన్, ఆశాలు ఖాదర్‌బీ, అరుణ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపిడిఒ

సచివాలయాల్లో ఎంపిడిఒ తనిఖీలు

ప్రజాశక్తి-అల్లూరు: మండలంలోని ఇస్కపల్లి సచివాలయం- 1,2లను గురువారం ఎంపీడీవో శ్రీదేవి ఆకస్మిక తనిఖీలు చేపట్టి సిబ్బందికి పలు సలహాలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలియజేశారు. ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేపట్టి ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. అధికారుల విధులలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చెలికల సుబ్రహ్మణ్యం అనే వద్దుడు అనారోగ్యంతో మంచంలో ఉండగా వాలంటీర్ వెళ్లి పింఛన్ అందజేయడం హర్షించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో ఇఒపిఆర్డి పెంచల వీరేంద్ర, పంచాయతీ కార్యదర్శి మురళీకృష్ణ పాల్గొన్నారు.

మత్తుపదార్థాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: మండలంలోని నరసాపురం జిల్లా పరిషత్ పాఠశాలలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సిఐ ఎం.బాలకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థినీ,విద్యార్థులకు మత్తు పదార్థాల నివారణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. చెడు స్నేహాలకు, మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ రహిత ఏపీ దిశగా యువత అడుగులు వేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారులను ఆదుకోవాలి


ప్రజాశక్తి-ఉదయగిరి: పాడి పరిశ్రమలు నమ్ముకొని దిక్కుగా జీవనం సాగిస్తున్న పాల ఉత్పత్తిదారుల ఆదుకోవాలని ఏపీ జిల్లా రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య డిమాండ్ చేశారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆయన ఆందోళన చేపట్టి ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కొత్తపేట,దుత్తలూరు, కమ్మవారిపాలెం, దాసరపల్లి, వడ్డమూడి పల్లి గ్రామాల ఉత్పత్తిదారులు దుత్తలూరు పాలకేంద్రానికి పాలు తరలించే వారని దుత్తలూరు పాల డిపో మేనేజర్ పంజాబ్ నేషనల్ బ్యాంక్ మేనేజర్ ఇద్దరు ఒక్కటై పాల ఉత్పత్తిదారులకు బర్రెలు ఇప్పిస్తామని చెప్పి దొంగ సంతకాలతో బ్యాంకు నుండి లక్షల రూపాయలు లోన్లు తీసుకున్నారన్నారు. ఉత్పత్తిదారులను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకుల నుండి ఉత్పత్తిదారుల కు నోటీసులు రావడంతో కంగు తిన్న ఉత్పత్తిదారులు భయభ్రాంతులకు గురవుతున్నారని కావున జిల్లా ఉన్నత అధికారులు న్యాయమైన విచారణ చేపట్టి మోసం చేసిన వారిని శిక్షించి అమాయకులైన పాల ఉత్పత్తిదారులకు న్యాయం చేయాలని కోరారు.కార్యక్రమంలో ఎంపీటీసీ కాకు విజయ, మోసపోయిన పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

రైతాంగానికి ఊసే లేని బడ్జెట్..?

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: 2023–24 బడ్జెట్ కేంద్ర బడ్జెట్ ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టారు. గతేడాది రూ.1.40 లక్షల కోట్లతో బడ్జెట్ ఉండగా ఈఏడాది రూ.2.40 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టారు. భారతదేశంలో 6కోట్ల మంది వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. అటువంటి ప్రజలకు బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి కేటాయింపులు ఇంత స్వాయిలో తగ్గిస్తే ప్రజా రంజకం ఎలా అవుతుందని ప్రశ్నించారు. కరోనా కష్ట రంగాలు మైనస్ లో ఉంటే ఒక్క వ్యవసాయ రంగంలో మాత్రమే 3శాతం పెరుగుదల చేసిందని. అటువంటి రంగానికి బిజెపి ప్రభుత్వం ఇచ్చిన ప్రాధాన్యత ఇదా? ఉపాధి హామీ పథకానికి 30 వేల కోట్ల రూపాయల కోత ఆహార సబ్సిడీ పథకానికి 90 వేల కోట్ల రూపాయల కోత , ధాన్యం సేకరణకు 77 వేల కోట్ల రూపాయల కోత ఎరువుల సబ్సిడీలో 50వేల కోట్ల రూపాయల కోత విధించడం దారుణమని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి లక్కు కృష్ణ ప్రసాద్ పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై విమర్శించారు.

ఎలుకల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-అల్లూరు: పంట పొలాలను నాశనం చేస్తున్న ఎలుకల నివారణ పై కావలి ఏడిఎ కన్నయ్య రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. గురువారం మండలంలోని నార్త్ ఆములూరు గ్రామంలో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు పలు అంశాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గట్లపై ఎలుకలకు మందు పెట్టరాదని వాటి బొరియల వద్ద మట్టిని ప్రత్యేకంగా గుర్తించి ఒక పేపర్లో నూకలు, ఎలుకల మందు, నువ్వుల నూనె మిశ్రమం చేసి చిన్న పొట్లాలు కట్టి బొరియలను పూడ్చి అక్కడ ఉంచాలని సూచించారు. మనుషుల కన్నా ఎలుకలు చాలా తెలివగలని వివరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ షేక్ కరీముల్లా, షాఖాదర్ మాట్లాడుతూ నార్త్ ఆములూరు రైతులకు పొలంబడి కార్యక్రమం ద్వారా వ్యవసాయ అధికారులు ఎన్నో విషయాలు తెలియపరిచారని హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ మల్లికార్జున, మాజీ సర్పంచ్ లు షేక్ కరీముల్లా, పాడేటి సుబ్బయ్య, డేవిడ్, రైతులు శ్యాం కుమార్ రెడ్డి, పెదమల ప్రతాప్, గుంజ రమణయ్య పాల్గొన్నారు.


పరిశీలిస్తున్న ఎంఇఒ

ఎంఇఒ కార్యాలయానికి మరమ్మతులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: స్థానిక మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కేతా వేణుగోపాల్ రెడ్డి సహకారంతో గురువారం ఎంఇఒ కార్యాలయంలో మరమ్మతులు ప్రారంభమయ్యాయి. ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి 4 లక్షల రూపాయల వ్యయంతో మరమ్మతుల పనులు ప్రారంభించారు. సదరు పనులను ఈ కార్యక్రమంలో ఎంపిపి కేతా వేణు గోపాల్ రెడ్డి, ఎంపీడీఓ సి. శ్రీనివాసులు, మండల విద్యాశాఖ అధికారి షేక్ నజీర్‌బాషా పాల్గొని అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు.

ఎంఎల్ఎ అండతో గ్రావెల్ అక్రమ తరలింపు

ప్రజాశక్తి-కావలి

కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అండతో కొందరు గ్రావెల్ అక్రమంగా తరలిస్తున్నారని కావలి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు.స్థానిక టీడీపీ కార్యాలయంలో గురువారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ కావలి నియోజక వర్గంలోని దగదర్తి, బోగోలు మండలాల్లో ఉన్న గ్రావెల్ క్వారీలను టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ఉదయగిరి మాజీ శాసన సభ్యులు కంభం విజయరామిరెడ్డి, ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ మాజీ డైరెక్టర్ శ్రీమతి తాళ్లపాక అనురాధలతో కలిసి పరిశీలించారు. తడకలూరులో 15 ఎకరాలు, ఉలవపాళ్లలో 35 ఎకరాలు... విమానాశ్రయానికి కేటాయించిన భూముల్లో భారీగా గుంతలు తవ్వి, స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అండతో వైసిపి నాయకులు ధనార్జనచేస్తున్నారని ఆరోపించారు.అడ్డు చెప్పిన వారిపై రౌడీయిజం చేసి కేసులు బనాయించి వారిని హింసిస్తున్నా రని ఆరోపించారు. బోగోలు మండలంలో బిట్రగుంట పోలీస్ స్టేషన్ కి సమీపంలోనే రోడ్డుకు ఇరువైపులా 15 అడుగుల లోతులో గ్రావెల్ తవ్వకాలు జరిగి ఉన్నాయన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్టీ కాలనీలకు గ్రావెల్ కోసం 100 ట్రిప్పులు తాను గిక్కొని తీసుకున్నానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.ఈ విషయంపై అధికారులకు తానుఎన్నో సార్లు ఫిర్యాదు చేసినా ఇప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోక పోవడం బాధాకరంగా ఉందన్నారు. ఎమ్మెల్యే అండతోనే ఇటువంటి దారుణాలను కావలి నియోజకవర్గ ప్రజలు చూస్తున్నారని తెలిపారు.అభివద్ధి పైన గానీ, గ్రావెల్ అవినీతిపైన గాని బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యేకు సవాల్ విసిరారు. సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, మన్నవ రవిచంద్ర, ఆవుల రామకృష్ణ, జ్యోతి బాబురావు, తదితరులు పాల్గొన్నారు.



'కబ్జాలో వెయ్యి ఎకరాలు'

ప్రజాశక్తి-దగదర్తి

గత తెలుగుదేశం ప్రభుత్వంలో హయాంలో మండలంలోని తిరువీధిపాడు నుంచి దామవరం వరకూ సుమారు వెయ్యి ఎకరాలను మాలెపాటి సుబ్బ నాయుడు, బీద రవిచంద్ర ,సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కబ్జా చేశారని దగదర్తి ఎంపీపీ తాళ్లూరు వెంకట ప్రసాద్ నాయుడు అన్నారు. అనంతరం తన నివాసం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దగదర్తి చెందిన చేబ్రోలు వెంకట సురేష్ అనే రైతు తడికలూరు దగ్గర సర్వేనెంబర్ 153 లో సుమారు 15 ఎకరాల పొలాన్ని కొనుగోలు చేశారన్నారు. ఆ పొలంలో గట్టులు, దిబ్బలు ఉండడంతో ఆ రైతు పొలం సాగు చేసుకునేందుకు వీలు లేకుండా పోయిందన్నారు. ఆయన తన దష్టికి తీసుకొచ్చారన్నారు ఎవరైనా గాని మట్టి తోలుకున్న వాళ్ళు ఉంటే చెప్పి చదును చేయించుకొని సాగు చేసుకోమని చెప్పామన్నారు. సిలికా ప్రధాన పాత్రధారుడైన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పట్టణాలు తప్ప గ్రామీణ ప్రాంతాలు తెలియని అబ్దుల్ అజీజ్ గ్రావెల్ గురించి మాట్లాడే విడ్డూరంగా ఉందన్నారు. ఎంఎల్‌టీసీ గెలవలేని వ్యక్తి అయినా మాలపాటి సుబ్బరాయుడు ఎమ్మెల్యే గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో దామవరంలో విమానాశ్రయం కోసం సేకరించిన భూముల్లో బీద రవిచంద్ర సుబ్బానాయుడు కలిసి రైతులను బెదిరించి వారి దగ్గర నుంచి భారీ స్థాయిలో ముడుపులు తీసుకున్న చరిత్ర నీది కాదా .. కొత్తపల్లి కౌరుగుంట సున్నపుబట్టి సంబంధించిన చెరువులో 30 అడుగుల లోతు పెట్టి గ్రావుల తరలించి సున్నపట్టి గ్రామానికి చెందిన ముగ్గురు చిన్నారుల మతికి కారకుడు దుర్మార్గుడు నువ్వు కాదని విమర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉపాధ్యక్షులు తిరపతయ్య, రాష్ట్రపోలీస్ హౌసింగ్ బోర్డ్ డైరెక్టర్ పి అనిల్ రెడ్డి, వైసీపీ నాయకులు వరుణ్ రెడ్డి, మహేష్ నాయుడు, గిరినాయుడు, మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆక్రమణలో విద్యుత్ స్తంభం

ప్రజాశక్తి-కోవూరు: వాస్తు నెపంతో ఓ వ్యక్తి విద్యుత్ స్తంభాన్ని ఆక్రమించి ప్రహరీ గోడ నిర్మిస్తున్న సంఘటన కోవూరు పంచాయతీ పరిధిలోని కాపు వీధిలో చోటు చేసుకుంది. ఈ ప్రాంతానికి చెందిన భాస్కర్ రెడ్డి అనే వ్యక్తి ఇంటి నిర్మాణం చేపడుతున్నాడు. ఈ నేపథ్యంలో ఆ వ్యక్తి ఇంటికి ఈశాన్య ప్రాంతంలో ట్రాన్స్కో శాఖకు సంబంధించిన విద్యుత్ స్తంభం ఉంది. ఆ స్తంభాన్ని తొలగించాలని ఇదివరకే ట్రాన్స్కోకు వినతిపత్రం ఇచ్చారు. ఈ నేపథ్యంలో గురువారం ఆ స్తంభంతో సహా కొంత స్థలాన్ని ఆక్రమించుకొని ప్రహరీ గోడ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి శివకుమార్, గ్రామ సర్వేర్లు సంఘటనా స్థలానికి వెళ్లి ఆ స్థలాన్ని సర్వే చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. కేవలం వాస్తు కారణంగా స్తంభాన్ని ఆక్రమించుకోవడం పట్ల స్థానికులు సైతం తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ స్తంభం అక్రమంలో ఉన్న విషయమై విద్యుత్ శాఖ డీఈ సతీష్ బాబును వివరణ కోరగా ఆ విద్యుత్ స్తంభం గతంలో 30 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిందని ఆ స్థలం ప్రభుత్వానిదే అనే విషయమై పంచాయతీ కార్యదర్శికి లేఖ రాశామని తెలిపారు.



పారిశుధ్యాన్ని మెరుగుపరచాలి

ప్రజాశక్తి-అనంతసాగరం: మండల కేంద్రంలో విష జ్వరాలు ప్రబలి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గురువారం వైద్య,ఆరోగ్య సిబ్బందితో సిపిఎం మండల కార్యదర్శి అన్వర్ బాషా కలిసి ముస్లిం ఏరియాలో ఇంటింటి కి వెళ్లి డెంగీ దోమల లార్వాను గుర్తించి ఆరోగ్య సిబ్బందిచే ప్రజలకు అవగాహన కల్పించారు. దోమలు మంచి నీళ్లలో గుడ్లు పెట్టి ఉదయం,సాయంత్రం పూట పగలు కుడుతాయని, ఇళ్లలో నిల్వ ఉండే నీటిని, వర్షపు నీటిని పారేయాలని సూచించారు.మురుగు కాల్వలో దోమల నివారణ మందు చల్లారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ ఖాదర్ బాషా, ఆరోగ్య విస్తరణ అధికారి మంద చిన్నయ్య, నారాయణ,హెల్త్ సూపర్ వైజర్లు తానికొండ ప్రసాద్, పెంచల రెడ్డి, అహ్మద్ బాషా, షబ్బీర్, పెంచలయ్య, అబ్దుల్ ఖాదర్, ఎంఎల్‌హెచ్ పి ఉష, తదితరులు పాల్గొన్నారు.



పీడీఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్లురెడ్డిని గెలిపించండి

ప్రజాశక్తి-కావలి: కావలి పట్టణం తుపాన్ నగర్ సిపిఎం, డైఫీ ,సిఐటియు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం 18వ వార్డులో పొట్టి శ్రీరాములు స్కూల్, శివాలయం స్ట్రీట్, రామాలయం ప్రాంతాల లో పట్టభద్రుల ఓటర్లను కలిసి పట్టభద్రులఎమ్మెల్సీగా పిడిఎఫ్ తరపున పోటీ చేస్తున్న మీగడ వెంకటేశ్వరరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పి. పెంచలయ్య మాట్లాడుతూ ప్రస్తుతం అధికారంలోని వైసిపి, బీజేపీ కేంద్ర ప్రభుత్వాలు రెండు ప్రజా వ్యతిరేక పాలనసాగిస్తున్నాయని, నిత్యావసర సరుకుల ధరలు, వంటగ్యాస్, డీజిల్, పెట్రోల్, కరెంట్, బస్, రైల్వే ఛార్జీలు పెంచి ప్రజలపై మోయలేని భారాన్ని మోపడం జరిగిందని తెలిపారు.


ప్రచారం చేస్తున్న దృశ్యం

ప్రార్థనా సమావేశాన్ని జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-కావలి: కావలిలో ఈ నెల 11,12తేదీలలో కావలి మినీ స్టేడియంలో నెల్లూరు జిల్లా స్థాయిలోముస్లిము లు ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తున్న దీని "ఇస్థిమ"(ముస్లిముల ప్రార్థనా సమావేశం)ను జయప్రదం చేయాలని నిర్వాహక కమిటీ కన్వీనర్ మౌలానా గులాం రసూల్ సాహెబ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలు ఘనంగా జరుపనున్న ఇస్థిమ కోసం అన్ని ఏర్పాట్లు చేయిస్తామన్నారు.రెండ్రోజులపాటు జరిగే ఈ కార్యక్రమానికి మున్సిపల్ అధికారులు మినీ స్టేడియంను శుభ్రపరిచి,అవసరమైన తాగునీటిని సరఫరా చేస్తారన్నారు. పోలీస్ శాఖ వారికీ అవసరమైన ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తారన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఇక్కడ "వైద్య శిబిరాన్ని రెండ్రోజులపాటు ఏర్పాటు చేస్తారన్నారు.తమ పార్టీ (వైసీపీ)ఎల్లప్పుడూ మైనారిటీలకు అండగా ఉంటారని తెలిపారు.కార్యక్రమంలో ఇమామ్ సిరాజ్, షాహుల్ హమీద్, దస్తగిరి సాహెబ్, కుందుర్తి కామయ్య, కనుపర్తి రాజశేఖర్, గంధం ప్రసన్నాంజ నేయులు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కావలి ఎంఎల్ఎ

టీవీ, ప్రింటర్ బహూకరణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: మండలంలోని నల్లపరెడ్డి పల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు గురువారం స్థానిక సర్పంచ్ దొడ్ల శ్రీ దేవమ్మ , దొడ్ల వెంకు రెడ్డి, సహకారంతో టీవీ , ల్యాప్ టాప్ , ప్రింటర్ బహూకరించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సర్పంచ్ దొడ్ల శ్రీదేవమ్మను , వెంక రెడ్డి లను ఘనంగా సన్మానించారు. బట్టేపాడు జెడ్పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పెంచలయ్య మాట్లాడుతూ మా పాఠశాల బట్టేపాడు లో ఉన్నప్పటికీ మా విద్యార్థులకు ప్రత్యేక ప్రతిభ ఘనపరిచిన వారిని సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందని కొనియాడారు. వారు గ్రామానికి చేసిన అనేక మంచి పనులు గురించి ప్రజలందరికీ వివరించారు. ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించిన నల్లపురెడ్డిపల్లి పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు అభినంది ంచారు. కార్యక్రమంలో హాజరైన పంచాయతీ సెక్రటరీలు పద్మజ ఆనందబాబు , గ్రామ నాయకులు పెంచల రెడ్డి , కరవల్ల రవీంద్రారెడ్డి , ప్రతాప్ గ్రామ పెద్దలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


సన్మానిస్తున్న దృశ్యం

డ్రైవర్లకు జిల్లా స్థాయి పురస్కారాలు

ప్రజాశక్తి-కావలి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్.టి.సి.)నిర్వహిస్తున్న 34వ రోడ్డు భద్రతా వారోత్సవాల ముగింపు సభ గురువారం నెల్లూరు ఆర్టీసీ కాంప్లెక్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావలి డిపోకు సంబంధించిన నలుగురు డ్రైవర్లు "ప్రమాద రహిత డ్రైవర్" అవార్డులు సాధించారు. జిల్లా ఆర్టీసీ అధికా రులు వీరిని సత్కరించారు. నగదు బహుమతి, ప్రశంసాపత్రం అందజేశారు.



పేదల సంక్షేమమే ధ్యేయం

వరికుంటపాడు: మండలంలోని దక్కునూరు గ్రామంలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి రెట్టింపు ఉత్సాహంతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లా డుతూ వైసిపి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ఖచ్చితంగా లబ్ధిదారులకు చేరాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఎవరైనా ప్రభుత్వ వ్యతిరేకంగా తమ జనాల కోసం ప్రభుత్వాన్ని కానీ అధికారులు కానీ ఇబ్బంది పెట్టాలను కుంటే చూస్తూ ఊరుకునేది లేదని ఘాటుగా విమర్శించారు. కొంత మంది వ్యక్తులు తనపై దుష్ప్రచారం చేస్తూ తమ స్వలాభం కోసం లేనిపోని అపోహాలు ప్రజల మధ్య సష్టిస్తున్నారన్నారు. అలాంటి వారిని ఈ సందర్భంగా గట్టిగా హెచ్చరిస్తున్నానన్నారు. ఇప్పటికైనా తమ ప్రవర్తన మానుకొని ప్రజలకు మేలు చేరుకోరే విధంగా ప్రతి ఒక్కరు ఉండాలన్నారు. కార్యక్ర మంలో ఎంపిడిఒ విజయ భాస్క రరావు, తహశీల్దార్ అబ్దుల్ హమీద్, జెడ్‌పిటిసి రావేల నాగేంద్ర, ఉదయగిరి సిఐ గిరిబాబు, ఎస్ఐ బాల మహేందర్ నాయక్, సచివాలయ సిబ్బంది గ్రామస్తులు, భాస్కర్ రెడ్డి, గంగవరపు పుల్లయ్య పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలి

ప్రజాశక్తి-ఉదయగిరి: కృష్ణారెడ్డిపల్లి గ్రామ15 మంది నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం తహశీల్దార్ సానా. శ్రీనివాసుల రెడ్డికి గ్రామస్తులు రైతు సంఘ నాయకులు ఎంపీటీసీ కాకు విజయతో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండగానిపల్లి రెవెన్యూ కష్ణారెడ్డి పల్లి గ్రామంలోని సర్వేనెంబర్ 591, 593, 597 భూముల్లో గల 20 ఎకరాలు గత పది సంవత్సరాలుగా నిరుపేద ల సాధీనంలో మెట్ట పంటలను వేసుకొని జీవనం సాగిస్తున్నారని వివరిం చారు. మెట్ట మండలంలో జీవనా ధారం కోసం ప్రభుత్వం కల్పించిన నిరుపేదల భూములకు పట్టాలు ఇప్పించి సాగునీరు వసతిని కల్పించి ఆ కుటుంబాలను ఆదుకోవా లన్నారు. కార్యక్రమంలో గ్రామ స్తులు సుబ్బమ్మ, కాకు ఆదెమ్మ, వెంగమ్మ, రత్నమ్మ, వెంకటలక్ష్మి, రమణయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.


పనులు చేస్తున్న కూలీలు

ఉపాధి పనులు పరిశీలన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఉపాధి హామీ పథకం కూలీలు తమకు గిట్టబాటు వచ్చే విధంగా పని చేయాలని ఆత్మకూరు ఎంపిడిఒ సి. శ్రీనివాసులు తెలియజేశారు. గురువారం ఆయన మండలంలోని పమిడిపాడులో వింజమూరు రోడ్ నుంచి పోనుగోడు మీదుగా ఆత్మకూరు వెళ్లే రహదారికి ఇరువైపులా చేస్తున్న జంగిల్ క్లియరెన్స్ ఉపాధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లా డుతూ ఉపాధి హామీ పథకం లో పని కొల తలు మేరకు లేబర్ కూలి సొమ్ము వస్తుందన్నారు. ఈ మేరకు లేబర్ కల్పించాలని టెక్నికల్ అసిస్టెంట్‌కి సూచించారు. కార్యక్రమ ంలో ఫీల్డ్ సహాయకులు తిరుపతయ్య, మెట్ అరుణ, 36మంది ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచిఆఫీస్ :- 25/02/702, చైతన్యపురి, ఎం.వి.ఎస్. కళ్యాణమండపం ఎదురు, వేదాయపాలెం సెంటర్, నెల్లూరు.

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా 21.02.2023 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 337.21 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంకట తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
Cell : 8008812798

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు : కందుకూరు
O.S. No. 262 / 2017
I.A.No. 655 / 2022
గుంజి కోటయ్య మరియు ఇతరులు – వాది
Vs
వల్లెపు అంకమ్మ
మరియు ఇతరులు – ప్రతివాదులు

నోటీసు

To,
1) R5. గుంజి వెంకటేశ్వర్లు, వయస్సు53 సం॥లు,
2) R6. గుంజి శ్రీను, వయస్సు 49 సం॥లు,
3) R7. గుంజి వీరబాబు, వయస్సు 46 సం॥లు,
4) R8. గుంజి నాగరాజు, వయస్సు 42 సం॥లు,
5) R9. గుంజి అంకమ్మ, వయస్సు 37 సం॥లు,
వీరితండ్రి గుంజి కోటయ్య, నివాసము : సుబ్బారెడ్డి కాలనీ, గుడ్లూరు గ్రామం మరియు మండలం, నెల్లూరు జిల్లా.

పై తెలిపిన పిటిషన్ వాది ప్రతివాదులపై దాఖలు చేయుచున్నారు. మరియు మీ హాజరు నిమిత్తమై పై పిటిషను తేది: 10-02-2023 న వాయిదా వేసియున్నారు. కావున మీరు నేరుగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా కానీ తేది: 10-02-2023 న హాజరై మీ వాదనలను తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున కోర్టు వారు తీర్మానించెదరని తెలియజేయడమైనది.

// కోర్టు ఉత్తర్వుల మేరకు //
వి. సులోచన
వాదితరపు న్యాయవాది
కందుకూరు, ఫోన్: 77310 71818

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణ 39వ వార్డులో గురువారం తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బనాయుడు ఆధ్వర్యంలో "ఇదేమి ఖర్మ రాష్ట్రానికి "కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తెలుగు దేశం కార్యక్రమాన్ని నిర్వహించారు.రాష్ట్రంలో 'సైకో పాలన' పోయి 'సైకిల్ పాలన' రావాలని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా వీరితో పాటు పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు, గుత్తికొండ కిషోర్ బాబు, ద్రోణాదుల వాసంతి, వెంకట్రావు, కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళలు, యువత పాల్గొన్నారు.

చెత్త సంపద కేంద్రాన్ని అభివృద్ధి చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

గ్రామాల అభివద్ధికి ఆర్థిక వనరులు చేకూ ందుకు పంచాయతీలోని చెత్త సంపద కేంద్రాన్ని అభివద్ధి చేసుకోవాలని ఎంపీడీఓ ఐజక్ ప్రవీణ్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని కొండయ్య పాలెం గ్రామపంచాయతీ లో చేపడుతున్న చెత్త సంపద కేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రీన్ అంబసడర్ లతో ఎక్కడి ప్రాంతాన్ని అక్కడే పరిశుభ్రంగా ఉంచాలని షెడ్ నిర్మాణం చుట్టూ ఫెన్సింగ్ వేసుకోవాలని సూచించారు. కార్యక్ర మంలో కార్యదర్శి నాగూర్ బి.మండల కోఆర్డినేటర్ ఇమ్రాన్ పాల్గొన్నారు.

కేంద్రంలోఎన్‌డిఎ పాలన వైఫల్యం

ప్రజాశక్తి-కోవూరు

ప్రధాని నరేంద్రమోడీ నేతత్వంలోని ఎనిమిదన్నరేళ్ల ఎన్డీఏ పరిపాలన పూర్తిగా గాడి తప్పిందని, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా తప్పుడు నిర్ణయాలతో పేద ప్రజలు, రైతులు, కార్మికుల జీవితాలను దుర్భరం చేస్తోందని,జోడు పాదయాత్రకు సంఘీభావం తెలుపుతూ గురువారం పోతిరెడ్డి పాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గడపగడపకి కరపత్రాలు పంచారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుత్తి గుండాల మహేష్ రెడ్డి మాట్లాడు తూ. దేశంలో తయారీరంగం కుప్పకూలిం దన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా వ్యాపారాలు దెబ్బతిన్నా యన్నారు. అనేక కుంభకోణాలతో బ్యాంకింగ్ వ్యవస్థ అచేతనంగా మారిందన్నారు. ద్రోవ్యోల్బణం అదుపు తప్పిందని . నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. .కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హుస్సేన్ బాషా, మల్లికార్జున్ రెడ్డి, సుధాకర్, చలమయ్య, విష్ణు, మురళి, తేజ చంద్రశేఖర్, వెంకట్రావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై సమీక్ష

ప్రజాశక్తి-సీతారామపురం

మండలంలోని గుండుపల్లి పంచాయతీలో చేపడుతున్న అభివద్ధి పనులపై పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యుఎస్, ఎన్ఆర్ఇజిఎస్ అధికారులతో సర్పంచ్ చప్పిడి తిరుపతిరెడ్డి సమీక్ష నిర్వహించారు. అదేవిధంగా గుండపల్లి ఎస్సీ కాలనీలోని రోడ్డు పక్కన తాగునీటి పైపులైను రిపేర్ ఉండడంతో గ్రామస్తులు సర్పంచ్ చప్పిడి తిరుపతి రెడ్డికి తెలుపగా వెంటనే రిపేరు పనులను దగ్గరుండి పర్యవేక్షించి. సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో పిఆర్ ఎఇ శ్రీనివాసరాజు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ జగన్నాథం, ఎన్ఆర్ఇజిఎస్ ఈసి సువార్తయ్య, పాల్గొన్నారు.

జువ్వలదిన్నెలో విష్ణు శంఖారావం

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం జువ్వలదిన్నె ఎస్సీ పాలెం పంచాయతీలోని వెంకటేశ్వర పాలెం గ్రామాలలో విష్ణు శంఖారావం కార్యక్రమాన్ని గురువారం మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ప్రారంభించారు.

గ్రామంలోని విష్ణుకు అభిమానులు ,కార్యకర్తలు గ్రామస్తులు పూలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసన సభ్యుడిగా పోటీ చేయడానికి చివరి అవకాశం అని, ప్రజాసేవ చేసేందుకు ఒక్కసారి శాసనసభ్యుడిగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బాలకష్ణ రాజు, కురసపాటి గోపాల్ రెడ్డి, బిజ్జం వేణుగోపాల్ రెడ్డి, కర్రెద్దుల రాజేష్, రవీంద్ర రెడ్డి ,దళిత నాయకులు సుధాకర్ , సతీష్ ,గంజి జయరాం, జి.వి రమేష్, విష్ణు యువసేన, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విరువూరులో రైతు భరోసా

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని రైతు భరోసా కేంద్రంలోని విరువూరు గ్రామంలో మండల వ్యవసాయ అధికారి కిరణ్ ఆధ్వర్యంలో శనగ పంట పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రైతులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిరక్షణ సమతుల్యాత, పెట్టుబడులను తగ్గించడం, అత్యధికమైన దిగుబడిన పొందటం లాంటి విధివిధానాలను రైతులకు వివరించారు.

రైతులు అదుపు దిగుబడి కోసం వ్యవసాయ అధికారుల సలహాలు పాటించాలని తెలియజేశారు. ప్రతి ఒక్క రైతు తమ భూములను సంబంధించి భూసార పరీక్ష నిర్వహించుకోవాలని తద్వారా కొన్ని విషయాలను తెలుసుకోవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో సాంకేతిక అధికారి విజయరాజు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ డి శారద, జి శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

కావలిలో అన్నదానం

ప్రజాశక్తి-కావలి

సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో స్థానిక చెంచుగాని పాలెం గిరిజను లకు వెంగళ రావు నగర్ నివాసులు వడ్డి. వెంకటేష్–సంతోషం దంప తులు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహి ంచారు.

హైదరాబాదులో ఉంటున్న వారి అబ్బాయి వడ్డి– చైతన్య పుట్టిన రోజు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.కార్యక్ర మంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, స్థానికులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ సమావేశం

ప్రజాశక్తి-కావలి:

మండలంలో "15వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక" గురువారం నిర్వ హించారు.ఈ సమా వేశానికి వి.సంజీవరావు ప్రొసీ డింగ్ ఆఫీసర్ ఎం. మదుల ఏపిడి. కోవూరు ,ఏ.వి సుబ్బారావు ఎంపీడీఓ , ఎం . సురేష్ బాబు, జెడ్ పిటిసి సభ్యు లు జంపాని రాఘవులు, కూలీలు హాజరయ్యారు.